నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 13 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 13, 2023

SIDDIPET

పేజీలు : 8
PAGES


# అధైర్యపడొద్దు

ఒక్క ఫోన్‌చేస్తే గంటలో
మీ ముందుంటా...

- కార్యకర్తల పట్టుదలే చింతా ప్రభాకర్‌ను గెలిపించింది
- సమస్యలొస్తే ఏడుగురు ఎమ్మెల్యేలం పరిష్కరిస్తాం
- బీఆర్‌ఎస్ కుటుంబంతోనే సంగారెడ్డిలో విజయం
- వచ్చే స్థానిక సంస్థల్లో సత్తా చాటుదాం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సంగారెడ్డి పట్టణంలో
బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభ

పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు

8



సంగారెడ్డిలో బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభలో హరీశ్‌రావు, చింతా ప్రభాకర్‌ను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

**అధైర్యపడొద్దు.. అండగా నేనున్నానని** బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు భరోసానిచ్చారు. మంగళ వారం సంగారెడ్డిలో టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ అధ్యక్షతన కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏ సమస్య వచ్చినా ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలం ఉన్నామని, మీ సమస్యలను పరిష్కరించేందుకు కలిసి పోరాటం చేస్తామన్నారు. కార్యకర్తల పట్టుదల, బీఆర్‌ఎస్ కుటుంబంతోనే సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండాను ఎగురవేసి చింతా ప్రభాకర్‌ను గెలిపించామన్నారు. 2001 నుంచి 2014 వరకు ఉద్యమాల్లో ఉన్న బీఆర్‌ఎస్‌కు ఇదొక లెక్క కాదని, కార్యకర్తలు మనోనిబ్బరంతో ఉండాలన్నారు. పాలకపక్షం చేసే చిల్లర రాజకీయాలకు తలొగ్గకుండా బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఏ ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్యేక తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని చావు నోటి దగ్గరికి వెళ్లివచ్చిన కేసీఆర్‌కు ఇలాంటివి కొత్తకావని హరీశ్‌రావు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ప్రశ్నించాలని కార్యకర్తలకు సూచించారు. **- సంగారెడ్డి, డిసెంబర్ 12**



జహీరాబాద్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న తన్నీరు హరీశ్‌రావు

# ఎల్లప్పుడూ.. ప్రజల పక్షమే..

- అధికారంలో ఉన్నా...ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పోరాటం చేస్తాం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 7 స్థానాల్లో గెలుపొందాం
- నారాయణఖేడ్, మెదక్‌లో తక్కువ మెజార్టీతో ఓటమి చెందాం..
- తెలంగాణ కోసం కేసీఆర్ 11 రోజులు ఆమరణ దీక్ష చేస్తే ఢిల్లీ సర్కార్ దిగివచ్చింది...
- పదేండ్లలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశాం..
- తెలంగాణ కోసం మెదక్ జైలులో మూడు రోజులు ఉన్నా...
- జహీరాబాద్‌లో 24 గంటలు రాస్తారోకో చేశాం..
- కార్యకర్తలకు అండగా ఉంటాం.. ఎవరూ అధైర్యపడొద్దు
- బీఆర్‌ఎస్‌కు ఉద్యమాలు కొత్త కాదు.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తాం..
- మున్సిపల్, పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి
- జహీరాబాద్ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుంది..

8

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

జహీరాబాద్‌లో బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభ

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

**అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా..** ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభలో హరీశ్‌రావు మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 7 స్థానాల్లో గెలుపొందామని, నారాయణఖేడ్, మెదక్‌లో తక్కువ మెజార్టీతో ఓడిపోయామన్నారు. బీఆర్‌ఎస్‌కు జయం, అపజయం కొత్త కాదన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ 11రోజులు ఆమరణ దీక్ష చేస్తే ఢిల్లీ ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణ ఇచ్చిందన్నారు. జహీరాబాద్‌లో తెలంగాణ కోసం 24గంటలు రాస్తారోకో చేశామని, జైలులో మూడు రోజులు ఉన్నామని గుర్తుచేశారు. సాధించుకున్న తెలంగాణను పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేసినా.. ప్రజలు మార్పుకోరుకున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్‌కు ఉద్యమాలు కొత్త కాదని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడొద్దన్నారు. వచ్చే పార్లమెంట్, మున్సిపల్, పంచాయతీ, ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. **- జహీరాబాద్, డిసెంబర్ 12**



జహీరాబాద్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు మేలు

- బస్సు డిపోల్లో పరిశుభ్రత పాటించాలి
- మెదక్ కలెక్టర్ రాజర్షి షా
- ఆర్టీసీ డీఎం, అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష

3



మెదక్‌లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ముఖ్యాంశాలు..

- మెడికల్ కళాశాల కోసం స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించాం
- నిరుపేదలు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయానికి కసరత్తు
- హుస్నాబాద్ పట్టణం, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్ మున్సిపల్‌లో పౌరసన్మానం, సర్కారు దవాఖాన సందర్శన

# కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి

**హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయాన్ని** ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. హుస్నాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయనకు పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హుస్నాబాద్‌కు మెడికల్ కాలేజీ మంజూరు ఖాయమని, ఇందుకోసం స్థల పరిశీలన చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించామన్నారు. నిరుపేదలందరూ ఇండ్లు కట్టుకునేందుకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని తెలిపారు. హుస్నాబాద్ పట్టణాన్ని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సేవలందిస్తానని చెప్పారు. **- హుస్నాబాద్, డిసెంబర్ 12**




హుస్నాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్